
# "జాగృతి"

★

* రచన: శ్రీ ఎస్. కృష్ణ *



కిరణ్ కళ్ళు నిర్లిప్తంగా వున్నాయి. ఆ కళ్ళు శూన్యం లోకి కన్పించని వెలుగు కోసం చూస్తున్నాయి. మాసిన గెడ్డం, ఎఱ్ఱగా మండుతున్న అగ్నిగోళాల్లా కళ్ళు అతని గుండెల్లోని కసినంతా చూపిస్తున్నాయి, ఎందుకిలా జరిగింది? ఎందుకిలా జరిగింది? ఇందులో తన తప్పేమిటి? ఎన్ని సార్లు తనీ ప్రశ్న వేసుకోవడం? కోపంతో కూడిన వికటమైన నవ్వు జైలుగోడలమధ్య ప్రతిధ్వనించింది.

'ఇదేమిట్రా - ఇలా ఎందుకు నవ్వుతావు? చచ్చే టప్పుడన్నా హాపీగా, జాలీగా స్వర్గంలోకే వెడుతున్నట్టు చావాలిరా! అఫ్‌కోర్స్ ఆశయాల కోసం కొంతమంది ప్రాణాలు వదిలేస్తే నాలాంటి వారు సంతోషం కోసం ప్రాణాలిస్తార్రా? ఎందుకలా బాధగా నవ్వుతావు? సజీవంగా నవ్వరా; నవ్వుతూ చచ్చిపో!'

* * *

చివ్వున తలెత్తి చూశాడు కిరణ్. కిరణ్ కళ్ళలో నీళ్ళు - మసక వెలుతుర్లో మసకగా ప్రతి ఫలిస్తున్నాయి. 'రఘూ!' కఠినంగా ఉందా పిలుపు. 'నీకు సరే బంధువులు బంధాలు ఏవీ లేవురా! కాని నన్ను ఎమ్. ఎస్. సి. చదివించి నా మీదే ఆశలు పెట్టుకొన్న నా వాళ్ళను గూర్చి ఆలోచించవేరా? అసలు నేనేం నేరం చేశాను? తప్పంటూ నేను చేస్తే నా అంతట నేనే పోలీసుల దగ్గరకెళ్ళేవాడినిరా! కాని, అన్యాయంగా నేను చెయ్యని నేరానికి నా చేతులకు సంకెళ్ళు వేశారు. న్యాయం గొంతు నులిమి నా మెడకు ఉరితాడు రేపు బిగించబోతున్నారు. నా కోసం గవర్నరు చుట్టూ, రాష్ట్రపతి చుట్టూ తిరుగుతూ నా ఉరి రద్దు కోసం నానా తిప్పలు పడుతున్న నాన్నను చూస్తే ఈ జైలుగోడలను బ్రద్దలు కొట్టుకొని వెళ్ళాలనిపిస్తుంది.' తన తండ్రి పడుతున్న బాధను చూడలేని ఆవేదన ఆ గొంతులో సుడులు తిరుగుతోంది.

'కిరణ్! నాక్కూడా ఉరిశిక్ష పడింది కదా - మరి నేను నీలాగ ఏడవడం లేదు. పిరికివాడా! నవ్వుతూ చావాలిరా! దట్ ఈజ్ మై ప్రిన్సిపిల్. 'జీవితం ఏమిటి? వెలుతురు చీకటి.' వేదాంతపు ధోరణిలో పాట నెత్తుకొన్నాడు మనోహర్ ఉరఫ్ రఘు.

'నోర్ముయ్.... ఇక్కడ కూడా నీకూ నాకూ పోటీనా? ఖూనీ కేసులతో, భయంకరమైన రేప్ కేసులతో సంబంధం ఉన్న నిన్ను ఉరి తీస్తే చాలదురా! పూర్వంలో రాళ్ళతో కొట్టి భయంకరంగా కొట్టి చంపేవారే. అలా చంపినా పాపం లేదు.'

'దట్సాల్ - అంగీకరిస్తున్నారా కిరణ్! కాని (అదో మాదిరి నవ్వు ఆ పెదాల మీద) నువ్వు ఏం నేరం చెయ్య లేదే! ఏ రేప్ కేసులోనూ నీకు భాగం లేదే! ఏ ఖూనీ కేసుకూ నీకూ సంబంధం లేదే! మరెందుకొచ్చావు నువ్వు జైలుకు? నువ్వే నేరం చెయ్యలేదు. కాని, నేను ఎన్నో చేశాను. నాకు పడింది ఉరిశిక్ష? నీకు పడింది అదే! ఎన్నో నీతి నియమాలు, నిజాయితీపరమైన ఆదర్శాలు ఉన్న నువ్వు ఒక్క ఖూనీకోరుతో సమాన మయ్యావురా?'

'అదే నా బాధ! కాని, పూర్వంలో లా రాళ్ళతో కొట్టి చంపే అలవాటే ప్రస్తుతం ఉంది అనుకో! అప్పుడేమవుతుంది? నిన్ను కూడా అలాగే చంపుతారు. నీకయినా నాకయినా యీ క్షణాలే జీవితంలో చివరివి. నేను చస్తున్నాను అని పెద్దగా నాకు బాధగా లేదు. కాని అమాయకుడివి నువ్వు. ఉరికంబం ఎక్కుతున్నావు. డోన్ట్ అప్‌సెట్ మిగిలిన యీ క్షణాలను అపురూపంగా భావించి కులాసాగా గడిపెయ్యాలి. కమాన్!' కిరణ్ చెయ్యి పట్టుకున్నాడు మనోహర్.

* * *

పేరుకు తగిన రూపం మనోహర్‌ది. చిలిపిగా-అల్లరిగా తిరిగే మనోహర్ కిరణ్ రూమ్మేటు. దీక్షగా చదివి పైకి రావాలనే కిరణ్‌కు జీవితాన్ని ఏ లక్ష్యం లేకుండా అల్లరిగా గడిపెయ్యాలనే మనోహర్‌కు పోలికే లేదు. మొదట్లో

USE ALWAYS..........

Ramu®
VESTS

4964-80
ISI
FINE

Noble®
VESTS

Mfrs

Phone : 22012

Ramu Hosieries : : Lakshminagar-TIRUPUR-638 602.

మనోహర్‌లో చిలిపితనం మాత్రమే చూడగల్గాడు. కాని, పోను-పోనూ మనోహర్‌లోని దానవత్వం ఒక్కొక్క రూపాన బయటకు రాసాగింది. ఓ రోజు—

'ఒరేయ్! నువ్వు యీ రోజు ఏం చేశావో నీకు తెలిసే చేశావా?'

'చచ్చు ప్రశ్న....ఎవరయినా కళ్ళు మూసుకుని తమకు తెలియకుండా ఏమైనా చేస్తారా? ఈ ప్రశ్న నే నడగాలి నిన్ను.'

'కాని, యీ సమాధానం నేను చెబుతానని నువ్వు ఊహించి ఉండవురా! నువ్వు ఆ అమ్మాయి చెయ్యి పట్టుకొని....ఆ పిల్ల చెప్పు పట్టుకోవడం - నాకేం తెలియదండీ అంటూ జనాన్ని బుకాయిస్తావా? ఎందుకొచ్చిన పాడు పనులూ యివి!'

'అనుభవించడం చేతకాని డైలాగులు అరిగిపోయిన గ్రామఫోను రికార్డులా వాగకు, బ్రదర్!'

'శ్రీకృష్ణ పరమాత్మవు మాత్రం కావాలనుకోకు నువ్వు. ఈ కాలాన్ని బట్టి మన సమాజానికి రఘురాముడు కావాలిరా! నిన్ను 'రఘూ' అని పిలుస్తాను. గతః-గతః ప్లీజ్ ఇంకెప్పుడూ గొడవలు తెచ్చుకోకు.'

పెద్దగా నవ్వుతున్న మనోహర్ వైపు విచిత్రంగా చూశాడు కిరణ్.

'ఒరేయ్, కిరణ్! సినిమా అంతా చూసి 'సినిమాలో హీరో ఎవరు?' అని అడిగాడట నీలాంటివాడు. నువ్వు నన్ను 'రఘు' అని పిల్చినా నా పెడబుద్ధులు పోతాయా? చెప్పు....ఒక రకంగా ఇది నా తప్పు కాదురా! నన్ను కని నామీద కనీస జాలి కూడా లేకుండా రోడ్డుమీద వదిలేసి వెళ్ళిన మా అమ్మదిరా! సంఘానికి భయపడో, సాంప్రదాయాల సంకెళ్ళు బద్దలు కొట్టలేదో నాకు తెలియదు. కాని, నన్ను అనాధగా వదిలేసి వెళ్ళిపోయింది. నా పేరు మనోహర్. నేను పెట్టుకొన్న పేరు అది. కాని, ఆప్యాయత' అనే మాట కర్థం నాకు తెలియదు. దొరికినప్పుడు తిన్నాను. లేనప్పుడు పస్తున్నాను. నా పదిహేనవ యేట నైతికంగా నా పతనం ప్రారంభమయిందిరా! విపరీతమైన ఆకలి దహిస్తూంటే అప్పటిదాకా తిండిపెట్టిన పాలికాపు అకారణంగా నేను దొంగనని తిట్టి ఇంట్లోంచి బయటకు పంపేస్తే అకలితో మండే కడుపు కింత తిండి కోసం దొంగతనం చేశాను. పట్టుబడ్డాను! 'దొంగ' అన్న ముద్ర తగిలించుకొన్నాను. కాని, నేను 'దొంగ' అనే ముందు నన్ను వదిలేసి తన దారి తాను చూచుకొన్న మా అమ్మది తప్పు కాదా? ఆ దెబ్బలు - అంటే అంత చిన్న వయస్సులో నేను దొంగగా తిన్న దెబ్బలు సమాజం పైనా కసిని పెంచాయి.

* * *

'మనోహర్! కష్టపడి పైకి రావడం నేర్చుకో. ఇతరులకు నష్టం కలిగించని పని ఏం చేసినా మన ఆనందం కోసం తప్పు కాదు. కాని, ఉష నిప్పు. కష్టపడి చదివే అమ్మాయి ఆ పిల్లతో తగువు అంటే మండే పొయ్యిలో తల పెట్టడమే. నువ్వు అనాధనన్నావు మరి....నీకు హాస్టల్ ఫీజు ఎవరు కడుతున్నార్రా?'

'అడిగావా భేతాళ ప్రశ్న! ఓ రాజకీయ నాయకుడు.... పేరు ఏమిటి? అని అడక్కు. అది భేతాళ రహస్యం! ఎందు కిస్తున్నాడంటావు? ఆయన దగ్గర పర్మినెంట్

గూండాని నేను. అండర్‌స్టాండ్? చెయ్యమన్న పని ప్రశ్నలెయ్యకుండా చెయ్యడమే నా ప్రత్యేకత. ఆయన నా ముఖాన కొట్టేది ఆఫ్టరాల్ రెండు వందల రూపాయలు. కాని, నేను ఆయనకు రెండు లక్షల పనులు చేసిపెడతాను. పసితనంలో అందరి హృదయాలు కుసుమాలు. కొన్ని పూలకు సరియైన రక్షణ దొరుకుతుంది. మరి కొన్నింటికి దొరకదు. అటువంటి సమయంలో ఆ పూలకు పట్టిన తెగులు చెట్టును మొత్తం ధ్వంసం చేస్తాయి. ప్రేమ కావాలిరా నాకు. నన్ను దగ్గరికి తీసుకొనే మాతృ హృదయం కావాలిరా! మనోహర్ హృదయం కరువు ప్రాంతంలో నీరు లేక, బీటలు పడిన ఆంధ్ర ప్రాంతపు పొలాల్లా, వర్షం కోసం అప్యాయతాను రాగాల సుధావృష్టి కోసం తపిస్తోంది.

ఒరేయ్ కిరణ్, పరీక్ష రిజల్టు దచ్చాయిట, నిద్రలెయ్యి.

ఈజ్ ఇట్ గబగబాలేచి ముఖం కడుక్కొని పేపరు కోసం పరిగెత్తారిద్దరు,

కిరణ్ ఫస్ట్‌క్లాస్. కిరణ్ ఆర్డనరీగా నువ్వు పాసయి నాకు క్లాసు వచ్చుంటే ఎలా ఉండేదిరా! నువ్వు దార్లో పడ్డావని సంతోషించేవాన్నిరా, మరి నీ నెంబరేమీ?

ఉందిలేరా, చూడు థర్డ్‌క్లాస్‌లో.

ఏమిట్రా, ఇది థర్డ్‌క్లాస్‌లోనా నీనెంబరుండేది. నువ్వు కొద్దిగా కష్టపడినా ఫస్ట్‌క్లాస్ వచ్చేదిరా.

అంతావిని ఆఖరకు ఇదేమిటనడం, తమకు మామూలే. అన లింతకు నేను పాసవుననుకోలేదు, అసలు పాస్ అయినందుకు సంతోషించు. ఇంక ఏం చెయ్యదల్చుకున్నావు.

ఎమ్. ఎస్. సి. లో చేరుతాను.

నేను నీతోనే బ్రదర్.

అదేలా సాధ్యం, సీటు దొరక్కపోవచ్చురా.

తిరిగి మళ్ళా అదేతీరు. చూడు, నేను ఓ రాజకీయ నాయకుడి పర్మినెంటుగూండా అనే విషయం తమకు ఎన్ని సార్లు మనవి చెయ్యాలండి. వెక్కిరిస్తున్నపోజులో మనోహర్. నిజంగా మనోహరంగా నన్నాడు.

చూడు బ్రదర్, నీకు ఉద్యోగం కావాలంటే ఓ ముక్క నాతో చెప్పేయ్. అప్పాయింటుమెంటు ఆర్డర్ నీ జేబులో ఉండేలా చూస్తాను,

అంటే రెకమండేషన్ చేయించగల పలుకుబడి నీకుందన్నమాట. కాని ప్రజాద్రోహులై ప్రజలసొత్తులో, ప్రజల కళ్ళలో దుమ్ముకొట్టే ఈ రాజకీయ నాయకుల పాదపూజచేసి ఉద్యోగం సంపాదించే దబ్బుతో, నా పొట్ట పోసుకోవడం నాకిష్టం లేదు. మనం పన్నులెందుకు కడ్తున్నాం. ప్రజాసంక్షేమానికి, దేశాభివృద్ధికి, అనాధగా నీపై అభిమానం ఉంది నాకు. ఒక స్నేహితునిగా గౌరవం ఉంది. కాని నువ్వు చెలాయిస్తున్న గూండా అధొక్కటి అంటే మాత్రం నాకసహ్యం. నీ సహాయానికి ధన్యవాదాలు. కానీ నాకే రెకమెండేషన్ వద్దు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారి క్రింద బానిసను కాలేను నేను.

అవన్నీ సరే, పద ముందు హోటల్‌కి.

ఎందుకు అని ప్రశ్నించబోయిన కిరణ్, మనోహర్ ముఖంచూసి ప్రశ్నకు అవకాశమివ్వకుండాఉన్న గంభీరమైన మనోహర్ ముఖాన్నేచూస్తూ, అతన్ని అనుసరించాడు.


# BHARATH TEXTILES

**MANUFACTURERS OF :**

**ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS.**

**63, Palani Andavar Koil Street, P. B. No. 19.**

**BHAVANI - 638 301.**

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది.

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన
♦ పావ్ లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్
బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.
MEXICO KNITTING MILLS
TRADE MARK
Phone: 22016
MEXICO KNITTING MILLS
43-A, Cauvery St—TIRUPUR - 638602

ఓ పెద్ద పొట్లాం పట్టుకొని పద రూమ్‌కు, ఎక్కు సైకిల్. అడక్కు ఎందుకు అని అంటూ సైకిల్ వెనక ఎక్కి కూర్చున్నాడు మనోహర్.

రూమ్‌లో కొచ్చారిద్దరూ। కిరణ్ కూర్చో. నేనో మాట డుగుతాను. కాదనకుండా చేస్తావా?

వాడికళ్ళలో నీలినీడలు, భయంకరానుభవాలు తెరలు. స్వాతివానకోసం ఎదురుచూసే ముత్యపుచిప్పలా స్వీట్ కోసం ఎదురుచూస్తున్న పసివానిమొహంలా ఉంది మనోహర్‌ముఖం కిరణ్‌కు,

అడగరా।

నాకు త్రుంచి ఈ చపాతీలు పెట్టరా। కిరణ్.

ఏమిటీ, విచిత్రమైన ప్రవర్తన. కాదనకుండా అందిస్తూనే కిరణ్ ఆలోచిస్తున్నాడు,

కిరణ్ నేను ఎపుడు ఓ పజిల్‌లా కన్పిస్తుంటాను. కాని దాదాపు ఏడేళ్ళక్రితం నన్ను దొంగగా గుర్తించిన మహానుభావులగుంపు నన్ను చద్చేలాకొటితే ఎనిమిదేళ్ళ పసిపాపగా మజ్జిగన్నం కలుపుకొచ్చి వళ్ళంతా దెబ్బలతో వడిఉన్న నాకు అన్నం ఆప్యాయంగా కలిపి పెట్టిందిరా। ఆ రోజు నేను తిన్న దెబ్బలకన్నా ఆ పసిబిడ్డ మనస్సులోని అన్నదానం నన్ను మానసికంగా మరింత చిత్రవధ చేపిందిరా? నాకంటూ మా అమ్మ వుంటే ఇలాగే కలిపిపెట్టేదికదా అన్పించింది. ఆపాప ఎవరో నాకు తెలియదు. కాని మొదటిసారి నా చెల్లెలను ఆ అమ్మాయిలో చూసాను. తిరిగి ఈ రోజు నీచేత తింటున్నాను. ఏ రోజైనా బిడ్డలు పరీక్ష పాసయతే అమ్మ సంతోషిస్తుంది, సంతోషంతో వాళ్ళచేత తీపివంటకాలను తినిపిస్తుంది. ఇప్పుడు నువ్వు ఇంటికెళ్తే మీఅమ్మ ఎంతో ఆనందంతో నీకు భోజనం పెడుతుంది, 'ఏదిరా। ఆ జీవితం ఎక్కడుంది। నా కెప్పుడొస్తుందా ఆనందం' కిరణ్ భుజాలనుఊపిస్తున్నాడు మనోహర్,

రఘూ। నేను నీకు ముందే చెప్పానుగా. నీ మార్గం మార్చుకో జీవితంలో, ఎప్పటికైనా నువ్వు, నువ్వు కావాలనుకునే ఆప్యాయతను పొందుతావు,

దట్సాల్, ప్రయత్నం చేస్తాను. నీ రూమ్‌లో ఉంటే నేను మారవచ్చు. ఒక్క ఉష విషయంలో మినహా। మిగతా అన్నీ చెడు అలవాట్లు మానడానికి ప్రయత్నం చేస్తాను. సరే, నీయిష్టం.

ఒక్కోసారి విన్నుచూస్తే ఈకిరాతకుడు ఎలా పుట్టాడా, అనుకుంటూన్నా నేను. కాని మరోసారిచూస్తే ఇంత సుకుమార హృదయం కల్గిన నువ్వు ఇంతటి రాక్షసకృత్యాలు ఎలా చేస్తాడా। అర్థంగాక తల పట్టుకుంటున్నాను.

ఈ సమాజంలో పరిస్థితుల ప్రభావానికి లొంగిపోయి గమ్యం తెలియనిసమయంలో అతుకుల బొతుకుల గతుకుల జీవనంతో సగటు జీవితాన్ని సమాజానికి హాని కల్గించడంతోనే గడుపుతున్న సగటుజీవి మనోహర్.

* * *

హాయ్, ఉషా। ఎలా ఉన్నావు, బావున్నావా।

ఏం మనోహర్। బి. ఎస్, సి. ఫైనల్‌లో నాచేత్తో నువ్వు తినబోయిన చెప్పుదెబ్బ గుర్తుందా?

ఉంది భామా। చాలా బాగా। అలాగే కోపంతో కంది పోయి చడామడా నన్ను తిడుతున్నప్పుడు. ఎఱ్ఱగా కంది పోయిన నీ చిలకముక్కు కూడా గుర్తుంది.

బి. ఎస్. సి. ఫైనల్‌లో నువ్వు నన్ను కొట్టాలనుకొన్నావు. ఎమ్. ఎస్. సి. ఫైనల్‌లో నేను విన్ను నా స్వంతం చేసుకోవాలనుకొన్నాను. ఏమంటావు నువ్వు? అరచి గోల పెట్టినా వినను. ఇక్కడెవ్వరూ లేదు. అయినా ఒంటరిగా ఇంతసాయంత్రం యూనివర్సిటీదాటి ఈ ప్రయాణం నాకోసం కాకపోతే ఎందుకు పెట్టుకున్నావు చెప్పు.

యూ షటప్ బ్లడీ ఫూల్ స్కౌండ్రల్,

Phone : 22465

మా తయారింపులు:—

* డాక్టర్, * ఏర్‌కూల్,
* గోల్డ్‌వీన్, * లైఫ్,
* టిప్‌టాప్, * ఐలెట్.

Regd. No. 306 682

**TURKEY KNITTERS,**

Lagshminagar Tirupur - 638 602.

ఈమాట నిజమేనా।

ఏ మాట.

యూ బాస్టర్డ్, ఏం తెలియదు నీకు ఉష విషయం. నువ్వు కష్టపడి చదువుతూంటే దారిలోకి వస్తావని అనుకున్నానే కాని ఇంత నికృష్టస్థితికి దిగజారతావనుకోలేదు, ఎప్పుడో మీ అమ్మ ఏదోచేసి నిన్ను కనిపారేసి వెళ్ళిపోయిందని కనపడ్డ ఆడపిల్ల నల్లా ధ్యేయంగా పెట్టుకుంటావా? నీకు ఆప్యాయంగా మజ్జిగన్నం కలిపి పెట్టిందన్నావే ఆ అమ్మాయే ఉష అయితే ఏం చేస్తావు.

స్టాపిట్? ఉషను నేను ప్రేమించాను. కాని నాలాంటి గూండాను ఆ పిల్ల పెళ్ళి చేసుకుంటుందా? చదువులో, అందులో అన్నింటిలో మిన్న ఉష నాకంటే. అందుకే ఆమెను పెళ్ళికి ఒప్పించడానికి ప్రయత్నిస్తున్నాను.

మీరు నన్ను పెళ్ళి చేసుకోవడానికి సిద్ధంగాఉన్నా మిమ్మల్ని ఆ పెళ్ళి చేసుకొనడానికి నేను సిద్ధంగాలేను మనోహర్. పెళ్ళి అనేది జీవితంలో ఒకభాగంమాత్రమే, కాని జీవితమంతా అదొక్కటే కాదు. శారీరకంగా నేను బలహీనంగా ఉండి ఒక్కసారి మీ ముందు పడినంతమాత్రాన అన్నింతలో నేను ఓడిపోవాలని లేదు. నేను చెప్పిన మనోహర్ ఇతడే ఇన్‌స్పెక్టర్‌గారు.

షాక్ తిన్నట్టయింది మనోహర్ పరిస్థితి.


ఎదురుగా పోలీసులు. కిరణ్ ఒకరోజు నా నాయకుడు అదే నా రాజకీయనాయకుడు చెప్పిన పని చెయ్యలేదు. నువ్వు వద్దన్నావని పాతకక్ష ఆధారలగా ఇప్పుడు వాడు వాడికి దొరికిన ఆధారాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాడు. వస్తాను బ్రదర్. జీప్ ఎక్కాడు మనోహర్. జీప్ వెనుక నెక్కుతున్న కిరణ్ మనస్సులో సంఘర్షణ. ఏపాపం ఎరుగని ఉషని కాపాడడమా?

మనోహర్‌ని కాపాడడమా।

ఉష కాంతిరేఖలా స్థిరనిశ్చయంతో జీప్‌లోంచి ముందుకు చూస్తోంది.

* * *

ఎమ్. ఎస్. సి. సర్టిఫికేట్ తీసుకొని మనోహర్ ఆలోచనలతో స్వగ్రామం బయలుదేరాడు కిరణ్. రాజకీయ హత్యలకు గూండా యజమానికి మారుపేరు ఆ వూరు. ఎప్పుడూ పోటీ ఆ ఊర్లో వున్న ఇద్దరు మానవ ధన




నోవెల్ వజ్రములు

నగలను అలంకరించుటకు,

విశిష్టతకు ప్రసిద్ధి చెందినది.

**అన్నివిధములైన కలర్ కమలములూ**

**మా వద్ద దొరుకును.**


మా వజ్రములకు గ్యారంటీ ఇవ్వబడును.

——: వివరములకు :——

Phone No. 27468

**Novel Diamond Works**

2 C. Chinna Sowrastra St. : : TIRUCHIRAPALLI - 620 008.



సురేష్ ప్రొడక్షన్స్‌వారి "మాంగల్య బలం" చిత్రంలో శోభన్‌బాబు - రాధిక

మదాందుల మధ్య కేంద్రీకృతమవుతుంది. రాజకీయాది కోసం చెయ్యని ఘోరం ఉండదక్కడ. కాని, యీ సారి రాజకీయ చైతన్యం కలిగిన యువజన సంఘం అక్కడ వెలసింది. ఊరి పెద్దమనుషులుగా బ్రతుకుతూ ప్రజలను గూర్చి ఉపన్యాసాలిచ్చే వారి అధికారం కొనసాగడానికి ఆటంకం ఏర్పడడంతో ఊరి పెద్దమనుషుల వైరం అంత మయ్యింది. ఐక్యత క్రొత్తగా చిగురు తొడిగింది. యువ జన సంఘం నాయకుడు రంజన్ అంతం కావాలి. అప్పటికి కాని వారికి స్వాంతన చిక్కదు.

* * *

చిమ్మచీకటి... గుడ్లగూబల అరుపులు, నక్కల వూళలు వినిపిస్తున్నాయి. కిరణ్ ఎక్కిన నైట్ బస్ రెండు గంటల లేటు. బస్సు దిగిన తర్వాత ఊళ్ళోకి కనీసం మూడుమైళ్లు నడవాలి. సమయం రెండు గంటలు కావస్తోంది. సర్టిఫికేట్స్ ఫైలును పట్టుకొని వడి-వడిగా ఊరివైగా అడుగులేస్తున్నాడు. దాదాపు తాటితోపు ప్రాంతానికి చేరుకున్నాడు. ఇక్కడే పూర్వంలో హత్య చెయ్యబడ్డ ఇద్దరు దెయ్యాలై తిరుగుతున్నారని ప్రతీతి. దెయ్యాలున్నాయంటే నమ్మని కిరణ్ చిన్నగా నవ్వుకున్నాడు. తాటితోపు చిమ్మచీకట్లో దెయ్యాల తోపులా వుంది. దగ్గర్లో అడుగుల చప్పుడు ... తలత్రిప్పి చూశాడు కిరణ్. ఎవ్వరూ లేరు. ముందూ వెనుక ప్రక్కలా చూశాడు. ఊహూం... ఎవ్వరూ కన్పించలేదు. ఉష మనస్సులో మెదిలింది కిరణ్‌కు. ఎంత ఆత్మస్థైర్యం ఆ అమ్మాయికి. సమాజద్రోహికి భార్యను కాలేనని ధైర్యంగా అతి క్లిష్టమైన పరిస్థితిని కూడా ఎదుర్కొంటున్న ఉష అంటే అనుకోకుండా గౌరవం పెరిగిపోతుంది. కిరణ్ మనస్సులో ఆలోచనల అంతర్వాహిని తెగిపోయింది. 'అమ్మా!' అన్న దిక్కులు ప్రతిధ్వనించే కేకతో.

'రంజన్....అవును రంజన్ గొంతు అది! పదవ తరగతి దాకా తనతో కలిసి చదివిన రంజన్....రంజన్!' పెద్దగా కేక పెట్టి తోపుకడ్డంగా ఆ కేక విన్పించిన దిక్కుగా పరిగెత్తాడు కిరణ్.

ఎల్లప్పుడూ.......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

ఎవరిదో అరుపు వినిపించడంతో మనుషులు పారిపోతున్న చప్పుడు. కాళ్ళ క్రింద ఎండిపోయిన ఆకుల గల-గల. తాటితోపు మధ్యలో రంజన్ పడిపోయి ఉన్నాడు. కిరణ్ కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి. రంజన్ ! ఎవరు చంపారు నిన్ను? కోపంతో పళ్ళు పట-పట కొరికాడు కిరణ్. గుండెల్లోంచి కత్తి తీయమన్నట్టు సంజ్ఞ చేశాడు రంజన్. ఏ పరిస్థితిని గమనించని కిరణ్ రంజన్ గుండెల్లోంచి కత్తి తీశాడు. ఎఱ్ఱటి రక్తంలో తడిసిన కత్తి.... పిచ్చి ఆవేశంతో కత్తినక్కడే వదిలేసి తన చిన్ననాటి స్నేహితుడు రంజన్‌ను భుజాన వేసుకొని ఊర్లోకి పరిగెత్తాడు కిరణ్. కాని రంజన్ ప్రాణాలు తాటితోపులోనే అనంత వాయువుల్లో కలిసి పోయాయి.

* * *

ఉదయభానుడు ఉజ్వలంగా ప్రకాశిస్తున్నాడు. లేత భానుడి కిరణాలతో కిరణ్ గుండెమంట కూడా చెలరేగింది. పోలీస్ డిపార్టుమెంటు సాధించిన సాక్ష్యాధారాల ప్రకారం- కిరణ్ రంజన్‌ను హత్య చేశాడు. రంజన్‌ను చంపిన కత్తిపై కిరణ్ వ్రేలి ముద్రలు. అన్నింటిని మించి ఊరి పెద్దమనుషుల బలాలు, కిరణ్ శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు నీతి-నిజాయితీ సమాంతర రేఖలుగా నిలిచాయి. ధన బలం, అధికార బలం అధర్మానికి పట్టాభిషేకం చేశాయి. రంజన్ చెప్పింది, స్నేహితుడి కోసం కత్తి తీశాడు తను. ఊరు ఊరంతా తెలుసు - ఈ హత్య ఊరి పెద్దమనుషులే చేయించారని. కాని నోరెత్తాలంటే భయం. రేపు తమకే అది జరిగితే - ఇంకెవ్వరూ సహాయం రాక పోతే అనుమానం.

తరతరాలుగా మనలో నరనరాన జీర్ణించుకొని పోయిన ఉదాసీన రాజకీయ ప్రవర్తన మనల్ని బ్రిటీషు వారిముందు బానిసల్ని చేసింది. రాబర్ట్ క్లైవ్ చెప్పినట్టు మేం సిరాజుద్దీలాను పట్టుకొని వస్తున్నపుడు ప్రజలంతా చూస్తూ ఊరుకున్నారే కాని, మరేం చెయ్యలేదు. వారందరూ తలా ఒక రోకలికర్ర పట్టుకొన్నా మేం బ్రతికి బయట పడే వాళ్ళం కాము.' అని. విదేశీయులన్నప్పటి దాస్యభావానికి ఈనాటి ప్రజల భావాలలో పెద్ద మార్పు కనిపిస్తుందా? ఆక్రోశిస్తోంది కిరణ్ హృదయం.

కేవలం ఇది నా బిడ్డ ప్రాణసమస్య కాదు. మనజాతిలో మనల్ని మనం వంచించుకుంటున్నాం. మన ఐక్యతను మనమే కాలరాస్తున్నాం. నా బిడ్డ ప్రాణాలను రక్షించే నాథుడే లేడా? ఆవేదనతో మూగ వోయిందా పితృ హృదయం!

* * *

రాత్రి నాల్గు గంటలయింది. తెలవారబోతుంది ఇంకొక గంటలో. మనోహర్ చిద్విలాసంగా నిద్ర పోతున్నాడు. చచ్చిపోబోతున్నా నన్న దిగులు ఆ మొహంలో కన్పించడం లేదు. కోర్టు, సాక్ష్యాధారాలు లేకపోవడం, కేవలం సాక్ష్యంపై ఆధారపడి తీర్పు రావడం - ప్రపంచ న్యాయ వ్యవస్థ మొత్తంలోని లోపాన్ని వేలెత్తి చూపుతోంది. మనోహర్‌కు ఉష కేసులో ఇతర హత్యాకేసులతో సంబంధముందని రుజువైనందున ఉరిశిక్ష విధించబడింది.... కిరణ్ ! తన పేరు ప్రపంచానికి వెలుగు నివ్వాలని నాన్న పెట్టాడా పేరు తనకి. కాని, ప్రాణమిత్రుడు రంజన్‌ను చంపానని తనకు ఉరిశిక్ష పడబోతుంది. ఎక్కడుందీ ధర్మం? ఇది న్యాయస్థానాల లోపమా? లేక తన లోపమా? లేక ప్రజలలో లోపమా? గవర్నరు బంగ్లా చుట్టూ గార్డింగ్ ఉంటుంది. లోపలికెళ్ళి ఆయన్నెలా కలుసుకోవడం? ఇన్నాళ్ళు తిరిగాడు-తిరిగాడు మంత్రుల చుట్టూ! మంత్రుల దగ్గరికి ఓ రెకమెండేషన్ కోసం. రెకమెండేషన్‌తో ఉద్యోగం సంపాదించుకొనని. తెగేసి చెప్పిన కొడుకు రక్షణ కోసం. కిరణ్ తండ్రి మనస్సులో సముద్ర ఘోష. ఈ చివరి క్షణాల్లో ఏం చెప్పి ప్రయోజనమేమిటి? ఏం చేస్తే తన కిరణ్ తనకి దక్కుతాడు. కాలుగాలిన పిల్లిలా తిరగడం మినహా గవర్నర్ నివాస భవనంలో అడుగు పెట్టలేక పోతున్నాడు. తెల్లవారితే కిరణ్ లేడు. భానోదయం తనిక చూడలేదు. ఇక చీకటే తనకి. —సశేషం.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St. Madras-600079.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600001.